# పెన్ పవర్

## తెలంగాణ రౌండప్

సోమవారం | 29 జూలై 2024 | పేజీలు 8



నిజాంపేట్ నల్ల పోచమ్మ తల్లి..

- సూరారం కట్ట మైసమ్మ తల్లిని వేకువ జామునే అలంకరించిన ప్రధాన అర్చకులు శశాంకచారి..
- తెల్లవారు జాము నుండే పూజలు ప్రారంభం.. భక్తిశ్రద్ధలతో మొక్కలు తీర్చుకున్న భక్తులు..
- అమ్మవారి ఆలయాలు భక్తుల తాకిడికి రద్దీగా మారాయి..
- పట్టు వస్త్రాలు ధరించి బోనమెత్తిన మహిళలు.. నియోజకవర్గంలో బోనాల సందడి..
- సబ్ స్టేషన్ టిఎస్ఐఐసి కాలనీ వాసులు నల్లపోచమ్మ తల్లికి అమ్మవారికి బోనాలు..
- భక్తులు మొక్కలు చెల్లింపులో భాగంగా చిన్నారులకు బోనమెత్తిన ఘటనలు ఆకర్షణగా నిలిచాయి..
- పోతరాజుల వేషధారణల్లో "భరత్,రామ్" భక్తులను ఆకట్టుకున్నాయి..




బోనమెత్తిన చిన్నారి..


సూరారం కట్టమైసమ్మతల్లి..

# తెలంగాణ సాంప్రదాయానికి... ప్రతీక బోనాలు...

### సాంప్రదాయ దుస్తులు ధరించి అమ్మవారికి నైవేద్యంగా బోనం చెల్లించిన భక్తులు..

హైదరాబాద్‌లో ఆషాఢ మాసం బోనాలకు ప్రత్యేకత ఓ చరిత్ర ఉంది.. గోలకొండ కోటలో జగదాంబ అమ్మవారికి మొదటి బోనాలు చెల్లించడంతో ఆషాఢ మాసం బోనాలు మొదలవుతాయి.. ఆషాఢ మాసం చివరి ఆదివారం లాల్‌దర్వాజా బోనాలతో ముగుస్తుంది.. 1908లో అసఫ్‌జాహీలు కూడా బోనాలు చెల్లించారు.. మూసీనది ప్రవాహం చార్మినార్‌ను తాకడంతో..!వేలాది మంది ప్రజలు ప్రాణాలు కోల్పోయారు.. నిజాం ప్రభువు మీర్ మహబూబ్ అలీఖాన్ లాల్‌దర్వాజా అమ్మవారి ఆలయంలో పూజలు చేశారు.. సాంప్రదాయ ప్రకారం పసుపు కుంకుమ, గాజులు, పట్టు వస్త్రాలు సమర్పించి బోనాల ఉత్సవాలకు నాడు శ్రీకారం చుట్టారు.. అప్పట్నుంచే లాల్‌దర్వాజా సింహవాహిని ఆలయంలో ఆషాఢ మాసపు చివరి ఆదివారం బోనాల ఉత్సవాలను జరుపుతున్నారు.. అదే రోజు హైదరాబాద్ అంతటా వివిధ ప్రాంతాల్లో బోనాల వేడుకలు ఘనంగా నిర్వహిస్తారు.. తెలంగాణ వ్యాప్తంగా ప్రాంతాల వారిగా ఆషాఢ బోనాలతో పాటు.. శ్రావణమాసంలో తెలంగాణ పల్లెల్లో బోనాల సందడి అంబరాన్ని అంటుతుంది..

- మేడ్చల్ జిల్లా బ్యూరో, పెన్ పవర్, జూలై 28:

-2లో




ఎర్రకుంట చెరువులో అక్రమ నిర్మాణం..

# కలెక్టర్ సారూ..! ఎర్రకుంట చెరువును కాపాడండి..!

### జాయింట్ సర్వేలో గుర్తించిన చెరువు కబ్జాపై.. చర్యలకు జాప్యమెందుకు..?

- బాచుపల్లి మండలం ప్రగతినర్ గ్రామ పరిధిలోని ఎర్రకుంట చెరువు కబ్జాలో రెవెన్యూ ప్రోత్సాహం..!
- అక్రమార్కులకు ఇరిగేషన్ ఎన్ఓసి లేకపోయినా..! తహశీల్దార్ చొరవతో ఎన్ఓసి జారీ..!
- ఎర్రకుంట చెరువు జాయింట్ సర్వే రిపోర్ట్ సమర్పించి 2 నెల్లు గడిచినా చర్యలకు వెనుకడుగు..!
- ఎర్రకుంట చెరువు ఎఫ్‌టిఎల్ బఫర్ జోన్‌లో వేరే సర్వే నెంబర్‌తో అక్రమ ఎన్ఓసి ఇచ్చిన ఎమ్మార్వో..
- ఇరిగేషన్ ఎన్ఓసి లేకుండానే హెచ్ఎండిఏ పర్మిషన్‌కి నిజాంపేట్ మున్సిపల్ కీలక పాత్ర..?
- అక్రమ బహుళ అంతస్తుల నిర్మాణాలు .. ఎఫ్‌టిఎల్ బఫర్‌లోనే వస్తున్నాయని ఇరిగేషన్ నివేదిక..
- బీజేపీ నేతలు చెరువు కబ్జాపై ఫిర్యాదు చేయగా.. కలెక్టర్ తిరస్కరించారని ఆరోపణలు..

-4&5 లో

# తెలంగాణ సంస్కృతి, వారసత్వాన్ని కాపాడతాం

హైదరాబాద్ పెన్ పవర్: నగరంలోని కుతుబ్‌షాహీ హెరిటేజ్ పార్క్‌లో అగాఖాన్ ట్రస్ట్ ఫర్ కల్చర్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కుతుబ్‌షాహీ టూంబ్స్‌ను సీఎం రేవంత్‌రెడ్డి, మంత్రి జూపల్లి కృష్ణారావు, ఎంపీ అసదుద్దీన్ ఒవైసీ పరిశీలించారు. సీఎం అక్కడ మొక్క నాటి హరిత స్ఫూర్తిని చాటారు. 2013లో కుతుబ్‌షాహీ వారసత్వ సంపద పరిరక్షణ ప్రాజెక్టును

-6 లో




# తెలంగాణ సాంప్రదాయానికి.. ప్రతీక బోనాలు..



సూరారం కట్టమైసమ్మను అలంకరిస్తున్న ఆలయ ప్రధాన అర్చకులు శశాంకచారి..







తెలంగాణలో గ్రామ దేవతలను పూజించే సంప్రదాయం చారిత్రాత్మకమైనది.. గ్రామ పొలిమేరల్లో, చెరువు కట్టల దగ్గర అమ్మవారిని ప్రతిష్టించి పోలేరమ్మగా, కట్టమైసమ్మగా, గట్టు మైసమ్మగా, గడిల మైసమ్మగా, గండిమైసమ్మగా పూజించే సంప్రదాయానికి శతాబ్దాల చరిత్ర వుంది.. ప్రతియేటా బోనాల పండుగ నూతన ఉత్సహాలను సంతరించుకుంటుంది..

మొదటి పేజి తరువాయి

ఆషాఢ మాసంలో తొలకరి పలకరింపు.. పుడమి తల్లి పులకరింపుకు ప్రకృతి స్వరూపమైన అమ్మవారికి బోనాలు నైవేద్యంగా సమర్పించి భక్తులు మొక్కలు తీర్చుకుంటారు.. ప్రజలందరిని చల్లగా చూసే వివిధ రూపాలలో దర్శనమిచ్చే అమ్మవారి బోనాల వేడుకలు..!ప్రజలంతా అంగరంగ వైభవంగా సామూహిక సంబరాలు జరుపుకున్నారు.. నెల రోజుల పాటు వైభవంగా సాగే ఈ అపురూపమైన జాతర చారిత్రక తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలకు ప్రతీకగా నిలుస్తుంది.. అలనాటి నిజాం ప్రభువుల పాలన నుండి కులమతాలకు అతీతంగా అందరూ అమ్మవారికి బోనాలు సమర్పించడం ఆనవాయితీ.. గోలకొండ కోటలో వెలిసిన జగదాంబకు మొదటి బోనాలు సమర్పించుకోవడంతో ఈ వేడుకలు మొదలవుతాయి.. చివరి ఆదివారం వరకు ప్రతి రోజూ



విశేష పూజలు అందుకుట్టుంది.. జగదాంబ అమ్మవారికి తొలి బోనం సమర్పించడంతో సంబరం మొదలవుతుంది.. గోల్కొండ బోనాలు ముగిసిన వారానికి సికింద్రాబాద్‌లోని ఉజ్జయిని మహాంకాళి అమ్మవారికి బోనం సమర్పిస్తారు.. ఆతర్వాత సికింద్రాబాద్ అంతటా బోనాలు ఉత్సవాలు అంబరాన్నిఅంటుతాయి.. ఇక వరసగా లాల్ దర్వాజా, ధూల్‌పేట, బల్కంపేట్, పాతబస్తీతో పాటు హైదరాబాద్ నగర వ్యాప్తంగా అమ్మవారి ఆలయాల్లో బోనాల సంబరాలు వైభవంగా నిర్వహిస్తారు..

## కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో..

మేడ్చల్ జిల్లా కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని పలు ఆలయాల్లో బోనాల పండుగను వైభవోపేతంగా సంబరాలు చేసుకున్నారు.. ఆది పరాశక్తికి మారుపేరు అయిన అమ్మవారి ఆలయాలను రంగురంగుల విద్యుద్దీపాలతో అలంకరించి ఆలయప్రాంగణాలను అత్యంత సుందరంగా తీర్చిదిద్దారు.. సూరారం కట్టమైసమ్మ తల్లి ఆలయంలో భక్తులు అధికసంఖ్యలో పాల్గొని మొక్కలు తీర్చుకున్నారు.. అమ్మవారికి నైవేద్యంగా బోనం సమర్పించి ప్రత్యేకపూజలు నిర్వహించారు.. డప్పుసప్పుళ్ళతో శివసత్తులు, పోతరాజుల విన్యాసాలు.. భక్తులను ఆకట్టుకున్నాయి.. రాజకీయ పార్టీల నాయకులు నియోజకవర్గంలోని అమ్మవారి ఆలయాలను సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు.. ప్రతియేటా జరుపుకునే ఈ బోనాల వేడుకలు నూతన శోభను సంతరించుకుంటుంది.. జీడిమెట్ల టిఎస్ఐఐసి కాలనీలో నల్ల పోచమ్మ ఆలయంలో అమ్మవారికి ప్రత్యేకపూజలు నిర్వహించారు..

## పల్లవుల కాలంలోనే.. బోనాలకు ప్రసిద్ధి..

ఆరువందల సంవత్సరాల కిందట పల్లవులు పాలించిన కాలంలోనే హైదరాబాద్‌లో బోనాల పండుగ ప్రసిద్ధి చెందిందని చరిత్ర చెబుతోంది.. శ్రీకృష్ణదేవరాయలు ఏడుకోళ్ల నవదత్తి ఆలయాన్ని నిర్మించి బోనాలు సమర్పించుకున్నారు.. 1676లో సర్వాయి పాపన్న కరీంనగర్ హుస్నాబాద్‌లో ఎల్లమ్మగుడిని కట్టించి, అమ్మవారికి బోనాలు సమర్పించారు. 1869లో జంటనగరాలను ప్లేగువ్యాధి పీడించి ఎంతో మంది ప్రాణాలు కోల్పోయారు.. కాకతీయుల ఆధీనంలో గోలకొండ వున్నప్పట్నుంచే బోనాల సంబరాలు జరుగుతున్నాయనేది చారిత్రక సత్యం. ఆ తర్వాత గోలకొండను జయించి అధికారాన్ని చేపట్టిన కులీకుతుబ్ షా బాదుషాలు కూడా ఈ సంప్రదాయాన్ని కొనసాగించారు. నెల రోజుల పాటు అధికారికంగా అంగరంగ వైభవంగా బోనాలు జరిపించేవారట.. తానీషా ఆస్థానంలో మంత్రులైన అక్కన్న-మాదన్నల ఆధ్వర్యంలో గోల్కొండ కోట నుంచి షాలిబండలోని హరిబౌలి అమ్మవారి ఆలయం వరకు బోనాల ఉత్సవాలు ఘనంగా నిర్వహించే వారు..



# ఘనంగా బోనాల వేడుకలు..



నిజాంపేట్ బస్టాప్ దుర్గా మాత అమ్మవారి ఆలయంలో మహిళలు బోనాలు చెల్లించి ప్రత్యేక పూజలు..





సుభాష్ నగర్ 130 డివిజన్ వివిధ కాలనీలో ఆషాడ మాస పర్వదినం పురస్కరించుకొని బోనాల ఉత్సవాలలో పాల్గొన్న వారాల వినోద్‌కుమార్.. సుందర్ నగర్ కృషి కాలనీ మైత్రి నగర్ రాజీవ్ గృహకల్ప మరియు ఆనంద్ నగర్ రాజిరెడ్డి నగర్‌లో వినోద్ అమ్మవారికి ప్రత్యేకపూజలు నిర్వహించారు.. అనంతరం ఆలయ కమిటి సభ్యులు వారాల వినోద్‌ను శాలువాతో సత్కరించారు..









అమ్మవారి అనుగ్రహంతో ప్రజలంతా సుఖంగా జీవించాలని కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కె.పి. వివేకానంద్ అన్నారు..ఆదివారం 132 జీడిమెట్ల డివిజన్ కుత్బుల్లాపూర్ గ్రామంలోని మూడు గుళ్లలో నిర్వహిస్తున్న బోనాల వేడుకలకు ఎమ్మెల్యే కె.పి.వివేకానంద్ ముఖ్య అతిథిగా హాజరై స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కె.పి. వివేకానంద్ మాట్లాడుతూ అమ్మవారి దయతో ప్రజలంతా ఆయురారోగ్యాలు, అష్టైశ్వర్యాలతో జీవించాలన్నారు.. ఈ కార్యక్రమంలో జిహెచ్ఎంసి డివిజన్ల అధ్యక్షులు పుప్పాల భాస్కర్, పోలే శ్రీకాంత్, గ్రామ పెద్దలు బల్వంత్ రెడ్డి, నరసింహారెడ్డి, పెద్ది మల్లేశం, జంగారెడ్డి, భూపాల్ రెడ్డి, నాయకులు మాక్సూద్, నార్లకంటి శ్యామ్, కుంటా వేణు, నల్ల వేణు గౌడ్, నల్ల ప్రసాద్ గౌడ్, రాఘవరెడ్డి, మురళి గౌడ్, సిద్ధిక్, ఇబ్రహీం, సాజిత్, రాజు యాదవ్ తదితరులు పాల్గొన్నారు.. జీడిమెట్ల, పెన్ పవర్, జూలై 28:





ఆషాడ మాసం బోనాల పండుగ సందర్భంగా కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని దుండిగల్ మున్సిపాలిటీ,నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ మరియు జిహెచ్ఎంసిలోని పలు డివిజన్‌లలో ఆలయ కమిటీల ఆహ్వానం మేరకు అమ్మ వార్లను దర్శిచుకున్న టిపిసిసి ప్రధాన కార్యదర్శి కుత్బుల్లాపూర్ నియోజకవర్గం కాంగ్రెస్ నేత నర్సిరెడ్డి భూపతి రెడ్డి.. అమ్మవారికి ప్రత్యేకపూజలు నిర్వహించారు..

దుండిగల్, పెన్ పవర్, జూలై 28:





మీడియాతో మాట్లాడుతున్న బీజేపీ నేత ఆకుల సతీష్..

# కలెక్టర్ సారూ..! ఎర్రకుంట చెరువును కాపాడండి..!

## జాయింట్ సర్వేలో గుర్తించిన చెరువు కబ్జాపై.. చర్యలకు జాప్యమెందుకు..?



ఎర్రకుంట చెరువులో అక్రమ నిర్మాణం..



- బాచుపల్లి మండలం ప్రగతినర్ గ్రామ పరిధిలోని ఎర్రకుంట చెరువు కబ్జాలో రెవెన్యూ ప్రోత్సాహం..!
- అక్రమార్కులకు ఇరిగేషన్ ఎన్ఓసి లేకపోయినా..! తహాశీల్దార్ చొరవతో ఎన్ఓసి జారీ..!
- ఎర్రకుంట చెరువు జాయింట్ సర్వే రిపోర్ట్ సమర్పించి 2 నెల్లు గడిచినా చర్యలకు వెనుకడుగు..!
- ఎర్రకుంట చెరువు ఎఫ్‌టిఎల్ బఫర్ జోన్‌లో వేరే సర్వే నెంబర్‌తో అక్రమ ఎన్ఓసి ఇచ్చిన ఎమ్మార్వో..
- ఇరిగేషన్ ఎన్ఓసి లేకుండానే హెచ్ఎండిఏ పర్మిషన్‌కి నిజాంపేట్ మున్సిపల్ కీలక పాత్ర..?
- అక్రమ బహుళ అంతస్తుల నిర్మాణాలు .. ఎఫ్‌టిఎల్ బఫర్‌లోనే వస్తున్నాయని ఇరిగేషన్ నివేదిక..
- బీజేపీ నేతలు చెరువు కబ్జాపై ఫిర్యాదు చేయగా.. కలెక్టర్ తిరస్కరించారని ఆరోపణలు..

**మేడ్చల్ జిల్లా బ్యూరో, పెన్ పవర్, జూలై 28:** చెరువుల కబ్జాలపై కలెక్టర్‌లు కూడా కామ్‌గా ఉంటే కాపాడేది ఎవరు..? హైడ్రా కమిషనర్ ఏ.వి.రంగనాథ్ ఐపీఎస్ ఆధ్వర్యంలో చెరువులు, ప్రభుత్వ భూములు కాపాడే అవకాశం ఉందా..? కబ్జాదారులపై క్రిమినల్ కేసులు పెట్టాల్సిన జిల్లా కలెక్టర్‌కు..! ఫిర్యాదు దారులపై ఆగ్రహించడానికి కారణం..? తప్పడు ఎన్ఓసి జారీచేసిన బాచుపల్లి తహాశీల్దార్‌ని కాపాడేందుకు కలెక్టర్ ప్రయత్నిస్తున్నారా..? ఎర్రకుంట చెరువు కబ్జాదారులకు..! తప్పడు ఎన్ఓసి జారీచేసి సహకరించిన రెవెన్యూ అధికారులకు తేడా ఏముంది..? హైదరాబాద్ మెట్రోపాలిటన్ కమిషనర్‌కి ఇరిగేషన్ ఈఈ అనుమతుల రద్దుకు రాసిన లేఖకు స్పందించక పోవడానికి కారణం..? రెవెన్యూ, ఇరిగేషన్, మున్సిపల్, జీహెచ్ఎంసి, హెచ్ఎండిఏ శాఖలు విధుల్లో ఉండగానే..! కనుమరుగు అవుతున్న ప్రభుత్వ భూములు.. అంతరించిపోతున్న చెరువులు, గొలుసుకట్టు కాలువలు..! దీనికి కలెక్టర్ సమాధానం చెబుతారా..! అధికారుల విధుల్లో పారదర్శకత లోపించిందని ఒప్పుకుంటారా..! అంటూ బీజేపీ నేత ఆకుల సతీష్ ప్రశ్నిస్తున్నారు.. అధికార దుర్వినియోగానికి పాల్పడి ముడుపులతో ఎన్ఓసి జారీ చేసిన తహాశీల్దార్‌పై చర్యలు తీసుకోవాలని బీజేపీ నేతలు డిమాండ్ చేస్తున్నారు..


-5లో





ఎర్రకుంట చెరువులో నిరసన తెలియజేస్తున్న కాలనీ వాసులతో బీజేపీ నేతలు..

# కలెక్టర్ సారూ..! ఎర్రకుంట చెరువును కాపాడండి..!



GOVERNMENT OF TELANGANA
IRRIGATION & C.A.D DEPARTMENT

From
Sri K.Bansilal, B.E.,
Executive Engineer,
Irrigation Division No.1,
Hyderabad.

To,
The Metropolitan Commissioner,
HMDA,
Swarna Jayanthi Commercial Complex,
Ameerpet, Hyderabad-38.

Lr. No:EE/Irrg. Divn No.1/HYD/DB/DEE-T/AEE/D3/2023-24/1293 Dt: 11.12.2023.

Sir,

Sub:- I&CADD- Medchal-Malkajgiri District- HMDA Building Permission accorded to M/s MAPS Infra, Hyderabad for construction of proposed residential building consisting of 1 stilt + 5 Upper floors in Plot No.s 1188 & 1189 part in Sy.No.s 48 & 49 of Bachupally Village & Mandal,Medchal-Malkajgiri District to an extent of 318.11Sq.m is falling in the FTL/Buffer zone of Erra Kunta,Bachupally Village & Mandal,Medchal-Malkajgiri District – Request to revoke the issued permission to the M/s MAPS Infra, Hyderabad - Reg.

Ref:- 1. HMDA proceedings videLR.No.008369/BP/HMDA/1830/MED/2023 Dt:13.09.2023
2. Prajavani petition filed by Sri A.Satish to the District Collector, Medchal-Malkajgiri District held on 11.12.2023.


*****

It is to submit that, the Commissioner, HMDA has accorded the Building Permission to M/s MAPS Infra, Hyderabad for construction of proposed residential building consisting of 1 stilt + 5 Upper floors in Plot No.s 1188 & 1189 part in Sy.No.s 48 & 49 of Bachupally Village & Mandal,Medchal-Malkajgiri District to an extent of 318.11Sq.m which is falling in the FTL/Buffer zone of Erra Kunta,Bachupally Village & Mandal,Medchal-Malkajgiri District vide reference 1st cited.


In this connection, it is to submit that, Erra Kunta, Bachupally Village & Mandal,Medchal-Malkajgiri District is a preliminarily notified Lake with ID: 2800/E/17 with an FTL area of 2.033 acres. The above tank is situated at Sy.No.134 and has no Irrigation components, hence the Sy.No. boundary itself is fixed as the FTL Boundary. Previously, the field staff has taken up demolitions in the above subject site several times along with Revenue officials as the site was falling in the FTL/Buffer zone of Erra kunta when verified with the Geo coordinates. Even though several proposals were received in this office for issue of NOC in the subject land, the undersigned has not processed any of them.

(PTO)









GOVERNMENT OF TELANGANA

From
Sri. K. Srinivasulu,
Asst. Director (FAC),
Survey & Land Records,
Medchal-Malkajgiri District.

To
The District Collector,
Medchal-Malkajgiri District.

Rc.No. A1/ 78 /2024, Dt:- 12.06.2024.

Sir,

Sub:- Govt Lands-Medchal Malkajgiri District Bachupally Village and Mandal Sy.No. 134 to an Ext of Ac.03-00gts Encroachments – Demarcation report Submitted - Regarding.

Ref:- 1.Tahsildar Bachupally Lr. No. B/15/2024 Dt:-11.01.2024.
2. Prajavani Application.
3. This office reference No.A1/78/2024 Dt:- 09.02.2024.
4. Deputy Inspector of Survey (HQ) report Dt:-18.03.2024.

I invite your kind attention to the reference cited, and submit that where in the tahsildar bachupally addressed letter to the Assistant Director Survey and Land Records Medchal Malkajgiri District and requesting demarcation and fix up the boundaries Sy.No.134 to an Extent of Ac.3.00gts Government Land encroachment situated at Bachupalli Village and Mandal Medchal Malkajgiri District.

As per the request of the Tahsildhar Bachupalli this office Deputy Inspector of Survey directed to conduct demarcation and fix up the boundaries Sy.No.134 to an extent of Ac.3-00gts situated at Bachupalli Village and Mandal.

The Deputy Inspector of Survey conducted demarcation along with Mandal Surveyor Bachupalli and Revenue Staff as per the demarcation with reference to village map and fix up the Survey no. boundaries as shown to the Revenue Staff and Irrigation Office.

In this regard the District Collector Medchal Malkajgiri is requested to direct the Tahsildar Bachupalli Mandal for fix up the fencing above Sy.No.134 to an extent Ac. 3-00gts which is prime land (Government Land).

Yours faithfully,

Assistant Director,
Survey Land Records,
Medchal Malkajgiri District.

Copy to the Tahsildar, Bachupalli for information
Copy to Revenue Divisional officer, Malkajgiri for information.

**- 4 పేజి తరువాయి**

ఫిర్యాదులు స్వీకరించరు.. చర్యలు తీసుకోరు.. మేడ్చల్ జిల్లా ఎర్రకుంట చెరువులో అక్రమార్కులకు అండగా రెవెన్యూ యంత్రాంగం..నిజాంపేట్ కార్పొరేషన్ పరిధి ప్రగతి నగర్, సర్వే నెంబర్ 134లో 3.03 ఎకరాల్లో ఉన్న ఎర్రకుంట చెరువు ఎఫ్‌టిఎల్ బఫర్ జోన్‌లో అక్రమ కట్టడాల వెనుక, రెవెన్యూ, మున్సిపల్, హెచ్ఎండిఏ అధికారుల సహకారం పుష్కలంగా ఉంది.. హెచ్ఎండిఏ నుండి అక్రమంగా అనుమతులు పొందడం గమనార్హం..! ఈ వ్యవహారంలో తహశీల్దార్ ఎన్ఓసి కీలకంగా మారిందని తెలుస్తోంది.. సదరు నిర్మాణాలపై పలుమార్లు ఫిర్యాదు చేయగా..! చివరకి రెవెన్యూ, ఇరిగేషన్ జాయింట్ సర్వే చేసి..! ఎర్రకుంట చెరువు కబ్జాకు గురైనట్లు గుర్తించారు.. స్వయంగా ఇరిగేషన్ అధికారులు ఈఈ బన్సీలాల్, హెచ్ఎండిఏ కమిషనర్‌కి, మేడ్చల్ జిల్లా కలెక్టర్‌కు లేఖ రాశారు.. మరోవైపు జాయింట్ సర్వే నివేదికల ఆధారంగా బిజెపి నేతలు పలుమార్లు కలెక్టర్‌కి ఫిర్యాదు చేసినా చర్యలు మాత్రం శూన్యం..! కనీసం ప్రజావాణిలో ఎర్రకుంట చెరువుపై ఫిర్యాదు తీసుకోవడానికి కూడా కలెక్టర్ నిరాకరించడంపై అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు.. అయినప్పటికి ఆదివారం కాలనీ ప్రజలతో ఎర్రకుంట చెరువులో నిరసన చేపట్టారు..

## ఎర్రకుంట చెరువులో.. ఆరు నెలల్లో మూడు అక్రమ నిర్మాణాలు..

ఎర్రకుంట చెరువు వద్ద బీజేపీ నేత ఆకుల సతీష్ మాట్లాడుతూ..! సర్వే నెం.134, ప్రగతినగర్‌లోని ఏకైక చెరువు ఎర్రకుంట (ID:2800/E/17) 2016 నోటిఫికేషన్‌లో 3,033 ఎకరాల విస్తీర్ణంతో ఉన్నట్లు హెచ్ఎండిఏ అధికారులు 2014లో జారీ చేశారు.. మొత్తం 3.033 ఎకరాల విస్తీర్ణానికి ఇనుప కంచెను ఏర్పాటు చేశారని అన్నారు.. ప్రభుత్వ భూమిగా హెచ్చరిక బోర్డులు కూడా ఏర్పాటు చేశారని,. 2020, 2021, 2022లో చెరువులో ఆక్రమించిన అక్రమ నిర్మాణాలను కూల్చివేసి రక్షించిన అధికారులు..! గత 6 నెలలుగా అక్రమార్కులు చెరువు ఫెన్సింగ్‌ను తొలగించి..! చెరువులోని ఎఫ్‌టీఎల్ బఫర్ జోన్‌లో మూడు ప్రాంతాలను ఆక్రమించి, అక్రమ నిర్మాణాలు చేపట్టడం వెనుక అధికార యంత్రాంగం సహకారం ఉందని ఆయన ఆరోపించారు.. ఇరిగేషన్ ఎన్ఓసి లేకుండానే సర్వే నంబర్ 48, 49, 135, 136 చూపించి..! హెచ్ఎండిఏ మరియు నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ అధికారులు 3 అనుమతులు మంజూరు చేశారని అన్నారు..(008369/BP/HMDA/1830/MED/2023, 008370/BP/HMDA/1831/MED/2023&008371/BP/HMDA/1832/MED/2023&0057/BP/3142/2024&003832/BP/HMDA/0793/MED/2023) 3 నిర్మాణ పనులు కూడా శరవేగంగా జరుగుతున్నాయని ఎర్రకుంట ఇనుప కంచె తొలగించి నిర్మాణ పనులు చేపడుతున్నారని ఆరోపించారు..

## పదుల సంఖ్యలో ఫిర్యాదులు.. పట్టించుకోని కలెక్టర్: ఆకుల సతీష్..

మేడ్చల్ జిల్లా కలెక్టరేట్ ప్రజావాణిలో ఎర్రకుంట చెరువు కబ్జాపై పదుల సంఖ్యలో బీజేపీ ఫిర్యాదు చేసినా..! కలెక్టర్ పట్టించుకోకపోవడమే గాక.. గత వారం ఫిర్యాదును కలెక్టర్ స్వీకరించలేదని ఆరోపించారు.. చెరువులో డిఐ సర్వేను, మున్సిపల్, రెవెన్యూ, పోలీసు అధికారుల సమక్షంలో గత మార్చి 18 2024లో జరిగింది. కానీ, డిఐ/డిడీ సర్వేయర్ నిర్వహించిన జాయింట్ సర్వే నివేదిక (18-3-2024) 12 జూన్-2024 వరకు సరైన నివేదికను సమర్పించకుండా కాలయాపన చేసి..! ఆలస్యంగా సమర్పించడంపై అనుమానాలు వ్యక్తం చేశారు.. (Rc.No.A1/78/2024,12-6-2024)దీనిపై ఫిర్యాదు కూడా చేయడం జరిగింది. చివరికి అన్ని ఆధారాలతో జాయింట్ సర్వే రిపోర్ట్ ఆధారంగా జూన్ నెలలో కలెక్టర్‌కి ప్రజావాణిలో ఫిర్యాదు చేయడం జరిగింది. అదేవిధంగా 4th జులై 2024 ఇరిగేషన్ అధికారులు (Lr.no.EE/ఇరిగ్ Division no/DB/DEE-T/2024-25) హెచ్ఎండిఏ కి మరియు కలెక్టర్ కి చెరువులో మ్యాప్స్ మరియు ఇతర కన్‌స్ట్రక్షన్ చేస్తున్నారని, చర్యలు తీసుకోవాలని లేఖ రాసినా కలెక్టర్ చర్యలు శూన్యం..

ఎర్రకుంట చెరువు కబ్జాలపై చర్యలు తీసుకోవడం లేదని గతవారం ప్రజావాణిలో ఫిర్యాదు చేయడానికి వెళితే ఎర్రకుంట చెరువు ఫిర్యాదు తీసుకోవడానికి కూడా కలెక్టరు ఇష్టపడకపోవడం చూస్తేనే కబ్జాదారులకు సహకరిస్తున్నారా అనే సందేహం కలుగుతుందని ఆరోపించారు..! ఇప్పటికైనా సీఎం రేవంత్ రెడ్డి, హైడ్రా డైరెక్టర్ ఐపిఎస్ అధికారి రంగనాథ్ చెరువును పరిశీలించి, జాయింట్ సర్వే రిపోర్ట్ ప్రకారం చెరువులో వచ్చిన అక్రమ నిర్మాణాలను కూల్చివేసి చెరువు పరిరక్షించాలని, చెరువులో తప్పుడు ఎన్ఓసి ఇచ్చిన ఎమ్మార్వో పూల్ సింగ్ పై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.. ఈ కార్యక్రమంలో గొల్ల కృష్ణ, అరుణ్ రావు, ప్రదీప్, ముఖేష్, మురళీకృష్ణ, ఎల్ల స్వామి, కృష్ణ, సంతోష్ రెడ్డి, సురేష్, బలకోటేశ్వర్, అంబరెడ్డి,రాకేష్, పుర్వరెడ్డి, తిరుపతి రెడ్డి, కుమార్, రాకేష్, హరి తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ సంస్కృతి, వారసత్వాన్ని కాపాడతాం


- మొదటి పేజీ తరువాయి

అగాఖాన్ ఫౌండేషన్ చేపట్టింది. రాష్ట్ర సాంస్కృతిక శాఖతో కలిసి ఈ కార్యక్రమాన్ని నిర్వహించింది. ఈ సందర్భంగా సీఎం రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ.. శాతవాహనులు, కాకతీయులు, కుతుబ్‌షాహీలు ఈ ప్రాంతాన్ని పాలించారని తెలిపారు. ప్రతి ఒక్కరూ వారి ప్రత్యేకమైన సాంస్కృతిక ముద్రను వేశారని చెప్పారు. చార్మినార్, గోల్కొండ కోట, కుతుబ్‌షాహీ సమాధులు, పైగా సమాధులు, వేయి స్తంభాల గుడి, రామప్ప దేవాలయం, అలంపూర్ దేవాలయాలు వంటి వాస్తు అద్భుతాలకు తెలంగాణ నిలయంగా ఉందన్నారు. శతాబ్దాలుగా హైదరాబాద్ 'గంగా–జమునా తెహజీబ్'గా పిలువబడుతూ బహుళ జాతులు, సంస్కృతుల సామరస్యాన్ని చూసిందని పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ సంస్కృతి, వారసత్వాన్ని కాపాడటంతో పాటు ప్రపంచ పటంలో సగర్వంగా ఉంచుతుందని చెప్పారు. యునెస్కో గుర్తింపు పొందిన రామప్ప దేవాలయం తెలంగాణకు గర్వకారణమని రేవంత్‌రెడ్డి చెప్పారు.

**జైపాల్‌రెడ్డికి సీఎం రేవంత్ నివాళి**

కేంద్ర మాజీ మంత్రి జైపాల్ రెడ్డి వర్ధంతి సందర్భంగా నెక్లెస్ రోడ్డులోని స్ఫూర్తి స్థల్‌లో కుటుంబ సభ్యులతో కలిసి సీఎం రేవంత్‌రెడ్డి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా జైపాల్‌రెడ్డి చేసిన సేవలను ఆయన గుర్తు చేసుకున్నారు. కార్యక్రమానికి శాసనమండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, మంత్రి పొన్నం ప్రభాకర్, ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్ రెడ్డి, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఎంపీలు, అధికారులు హాజరయ్యారు.


## విదేశాలకు వెళ్లాలంటే ట్యాక్స్ క్లియరెన్స్ సర్టిఫికెట్ తప్పనిసరా..? కేంద్రం క్లారిటీ ఇచ్చేసింది..




**హైదరాబాద్ పెన్ పవర్:** భారత్ నుంచి విదేశాలకు వెళ్లాలంటే ఇకపై ట్యాక్స్ క్లియరెన్స్ సర్టిఫికెట్ తప్పనిసరిగా ఉండాల్సిందేనని జరుగుతున్న ప్రచారంపై కేంద్ర ప్రభుత్వం స్పందించింది. సెంట్రల్ బోర్డ్ ఆఫ్ డైరెక్ట్ ట్యాక్సెస్ ఈ ప్రచారంపై వివరణ ఇచ్చింది. ఇండియా నుంచి విద్య, ఉద్యోగ నిమిత్తం విదేశాలకు వెళ్లే ప్రతీ ఒక్కరూ ట్యాక్స్ క్లియరెన్స్ సర్టిఫికెట్ చూపించి, సెక్షన్ 230 సమర్పించాల్సిన అవసరం లేదని స్పష్టం చేసింది. తీవ్ర ఆర్థిక ఆరోపణలు ఎదుర్కొన్న వ్యక్తులు, ఆర్థిక నేరాల్లో ప్రమేయం ఉన్న వ్యక్తులు మాత్రమే ట్యాక్స్ క్లియరెన్స్ సర్టిఫికెట్ తప్పనిసరిగా సమర్పించాల్సి ఉంటుందని వివరణ ఇచ్చింది. నల్ల ధన నిర్మూలన చట్టం కింద భారత్ నుంచి విదేశాలకు వెళ్లే ప్రతీ ఒక్కరూ ట్యాక్స్ క్లియరెన్స్ సర్టిఫికెట్ సమర్పించాల్సిందేనని కేంద్ర బడ్జెట్ అనంతరం పెద్ద ఎత్తున ప్రచారం జరిగింది. దీంతో కేంద్ర ప్రభుత్వం తాజాగా ఈ వివరణ ఇచ్చింది. ఆర్థిక నేరారోపణలు ఎదుర్కొన్న వారితో పాటు రూ.10 లక్షలకు మించి ట్యాక్స్ బకాయిలు పెండింగ్?లో ఉన్న వాళ్లు కూడా ట్యాక్స్ క్లియరెన్స్ సర్టిఫికెట్ సమర్పించిన తర్వాతే దేశం దాటి వెళ్లేందుకు అనుమతి ఉంటుందని కేంద్ర ప్రభుత్వం స్పష్టం చేసింది. Income-tax Act, the Wealth-tax Act, 1957, the Gift-tax Act, 1958, or the Expenditure-tax Act, 1987 ప్రకారం ఎలాంటి బకాయిలు పెండింగ్?లో లేకపోతేనే ఆదాయపు పన్ను శాఖ సదరు వ్యక్తికి ట్యాక్స్ క్లియరెన్స్ సర్టిఫికెట్ ఇస్తుంది. ఈ సర్టిఫికెట్?ను పరిశీలించాక సంతృప్తికరంగా అనిపిస్తేనే విదేశాలకు వెళ్లేందుకు అనుమతి పొందే అవకాశం ఉంటుంది. ఇప్పటివరకూ ఉన్న నిబంధనల ప్రకారం సదరు వ్యక్తులు వెల్లడించే బకాయిలు, అప్పులు నల్ల ధన చట్టం పరిధిలో లేకపోవడంతో కేంద్ర ప్రభుత్వం ఇటీవల సవరణలు చేసింది. ఈ కొత్త నిబంధనలు అక్టోబర్ 1, 2024 నుంచి అమల్లోకి రానున్నాయి.

## AI ఐదేళ్లకు ముందే క్యాన్సర్ ను గుర్తిస్తుంది..

# ఆనంద్ మహీంద్రా పోస్ట్ వైరల్



రొమ్ము క్యాన్సర్ మహిళల్లో ఇప్పుడు ప్రధాన ఆరోగ్య సమస్య.. రొమ్ము క్యాన్సర్ కేసుల్లో ఎనిమిది కేసుల్లో ఒకటి ఇన్వాసివ్ గా మారుతుంది. 39 మంది మహిళల్లో ఒకరు ఈ వ్యాధితో చనిపోతున్నారు. మనిషి ప్రాణాలను రక్షించడంలో వైద్య శాస్త్రం చాలా అభివృద్ధి చెందినప్పటికీ రొమ్ము క్యాన్సర్ ను ముందస్తుగా గుర్తించడం చాలా అవసరం అంటున్నారు డాక్టర్లు. ఎప్పుడూ సోషల్ మీడియాలో యాక్టివ్ గా ఉంటే ప్రముఖ పారిశ్రామిక వేత్త ఆనంద్ మహీంద్రా రొమ్ము క్యాన్సర్ పై ఆసక్తికర పోస్ట్ X ఫ్లాట్ ఫాం లో షేర్ చేశారు. ఐదేళ్లకు ముందే రొమ్ము క్యాన్సర్ ను గుర్తించడంలో సహాయపడే ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ గుర్తించి ఆయన పోస్ట్ ను షేర్ చేసి హైలైట్ చేశారు.

AsymMirai అని పిలువబడే కొత్త AI వ్యవస్థపై అధ్యయనం రేడియాలజీ అనే సైంటిఫిక్ జర్నల్ లో ప్రచురించబడింది. ఎడమ, కుడి రొమ్ములలో తులనాత్మక( అంటే పోల్చినప్పుడు) మార్పులను గమనించడం ద్వారా రొమ్ము క్యాన్సర్ ను AI%సులభంగా గుర్తిస్తుందన్నారు. డ్యూక్ యూనివర్సిటీ పరిశోధకులు ఈ అధ్యయనాన్ని నిర్వహించినట్లు చెప్పారు. ఇప్పుడు ఉపయోగిస్తున్న రిస్క్ కాలిక్యులేటర్ టైరర్ కుజిక్ కంటే AsymMirai భవిష్యత్తులో రొమ్ము క్యాన్సర్ ను రెండింతలు గుర్తించకలుగుతుందంటున్నారు పరిశోధకులు. డ్యూక్ యూనివర్సిటీ పరిశోధకుడు డోనెల్లి AsymMirai గురించి ఆసక్తికర విషయాలను వెల్లడించారు. ఒక మహిళ ఎడమ , కుడి రొమ్ము కణజాలం హధ్య వ్యత్యాసాల ఆధారంగా వచ్చే ఐదేళ్లలో క్యాన్సర్ ను అభివృద్ధి చేస్తుందో లేదో ఖచ్చితంగా అంచనా వేయగలిగామని డోనెల్లి తన నివేదికలో వెల్లడించారు.

ఎప్పుడూ..ఒక సందేశంతో సోషల్ మీడియాలో యాక్టివ్ ఉంటారు ఆనంద్ మహీంద్రా.. ఆయన ఈ పోస్ట్ ను అలా షేర్ చేశారో లేదో.. నిమిషాల్లో వేలల్లో లైకులు, వ్యూస్ వచ్చాయి. ఈ పోస్టుపై ప్రముఖ డాక్టర్లతో సహా చాలామంది నెటిజన్లు రిప్లయ్ ఇచ్చారు.

ఓ డాక్టర్లు స్పందిస్తూ.. ఇది చాలా ఖచ్చితమైనది..మేము కూడా హృదయ స్పందనల నుండి కార్డియాక్ అరిథ్మియాను గుర్తించడానికి , రోగి దగ్గు నుంచి కోవిడ్‌ని గుర్తించడానికి కూడా AIని అన్వేషిస్తున్నాం.. AI మేము రోగులకు చికిత్స చేసేత విధానంతోపాటు ఎంతో హెల్ప్ ఫుల్ గా ఉంటుందని రాశారు. మరో నెటిజన్ స్పందిస్తూ.. ప్రాణాలను కాపాడే విషయం..మంచి మేసేజ్ అంటూ రాశారు.

## గిరాకీ కోసం ఇంత దారుణమా: వెహికల్స్ పంక్చర్ చేసే లక్ష్యంతో..రోడ్డుపై మెటల్ మేకులు విసిరాడు



**హైదరాబాద్ పెన్ పవర్:** ఇద్దరు ట్రాఫిక్ పోలీసులు రోడ్లు ఊడుస్తున్నట్లు ఓ వీడియో సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. ఈ వీడియో లో నెత్తిమీద పోలీస్ క్యాప్ లేని ఓ లేడీ ట్రాఫిక్ పోలీస్, ఓ మగ పోలీస్ ఇద్దరూ సీరియస్ రోడ్డు పైన ఏదో పడిపోతే కలెక్ట్ చేసుకుంటున్నట్లు కనిపిస్తుంది. బెంగుళూరులో కువెంపు సర్కిల్ దగ్గర అండర్ పాస్ దగ్గర తీసిన వీడియో అది. రోడ్డుపై ఉన్న ఇనుప మేకులను పనిగట్టుకొని పోలీసులు కలెక్ట్ చేస్తున్నారు. ఎందుకు? అక్కడికి మేకులు ఎలా వచ్చాయి.. దీని వెనక పెద్ద కథే ఉంది.. అదేంటో తెలుసుకుందాం రండి.. కువెంపు సర్కిల్ దగ్గర ఉన్న అండర్ పాస్ నుంచి వెళ్తున్న వాహనాలు అనుకోకుండా పంక్చర్లు అవుతున్నాయని వాహనదారులు ఇచ్చిన కంప్లైంట్ తో ట్రాఫిక్ పోలీసులు ఈ తక్షణ చర్యలు చేపట్టారు. అండర్ పాస్ దగ్గర రోడ్డు పై విసిరిన ఇనుప మొలలు ఎంతో శ్రమించి ఒక్కొక్కటికిగా కలెక్ట్ చేశారు ట్రాఫిక్ పోలీసులు.. దీని వెనక ఎవరున్నారు.. ఎందుకీ మేకులు విసిరారు అనే కోణంలో ఆరా తీస్తే.. ట్రాఫిక్ పోలీసులకు దిమ్మతిరిగే విషయాలు తెలిశాయి. వాహనాలకు పంక్చర్ చేసే లక్ష్యంతో పలుచోట్ల మెటల్ మేకులు విసిరినట్లు తెలిసింది. దీన్ని గుర్తించిన ట్రాఫిక్ పోలీసులు వాటిని తొలగించి వాహన దారుల ప్రయాణానికి ఎటువంటి ఆటంకం లేకుండా చేశారు. ఈ పోస్ట్ పై నెటిజన్లు స్పందిస్తూ... వాహనదారులకు ఇబ్బందులు కలిగించేందుకే ఇనుప మేకులు విసిరారని.. దోషులకు కఠినం శిక్షించాలని , ఇలాంటి చర్యలు సరియైనవి కావు అని మండిపడ్డారు. ఇక పోలీసులు చేసిన పనికి వారిని తెగ పొగిడేస్తున్నారు. కొంతమంది తమ వ్యాపారాన్ని పెంచుకునే లక్ష్యంతో సమీపంలోని మోటారు రిపేర్ షాపులు లేదా పంక్చర్ వాలాలు ఈ పనికి తెగబడి ఉంటారని చెప్పుకొచ్చారు.

ఈ విషయాన్ని సీరియస్ గా తీసుకున్న బెంగళూరు ట్రాఫిక్ పోలీసులు.. ఉద్దేశ్య పూర్వకంగా చేసిన ఈ చర్యకు పాల్పడిన నిందితులకోసం గాలింపు చర్యలు చేపట్టారు.

# జులై 31న శుక్రుడు.. సింహరాశిలోకి ప్రవేశం.. 5రాశుల వారికి పట్టిందల్లా బంగారమే..



గ్రహాల రాకుమారుడైన బుధుడు జూలై 16న సింహ రాశిలోకి ప్రవేశించాడు. వచ్చే నెల 22వ తేదీ వరకు బుధుడు అదే రాశిలో సంచరిస్తాడు. అయితే జూలై 31న శుక్రుడు తన దిశను మార్చుకుని సింహ రాశిలోకి ప్రవేశించి ఆగస్టు 25 వరకు ఇదే రాశిలో ఉంటాడు. సింహం రాశిలో బుధుడు, శుక్రుడి కలయిక వల్ల కొన్ని రాశుల వారికి లక్ష్మీనారాయణ యోగం ఏర్పడుతుంది. మేషరాశి, మిథునరాశి , మకర రాశి, తులారాశి, మీనరాశి వారు పట్టిందల్లా బంగారమేనని జ్యోతిష్య నిపుణులు చెబుతున్నారు. మిగతా రాశుల వారికి సింహరాశి లో శుక్రుడి సంచారం వలన ఫలితాలు ఏ విధంగా ఉంటాయో తెలుసుకుందాం

ప్రేమలు, పెళ్లిళ్లు, శృంగారం, శారీరక సుఖాలకు కారకుడైన శుక్రుడు... సింహరాశిలో ఎంతో హుందాగా వ్యవహరిస్తాడు. ఈ శుక్రుడిని తొమ్మిదవ స్థానం నుంచి గురువు, సప్తమ స్థానం నుంచి శనీశ్వరుడు వీక్షిస్తున్నందువల్ల ఈ గ్రహ కారకత్వాలలో కొంత మార్పు చోటు చేసుకుంటుంది. . . బుధుడు, శుక్రుడి కలయిక కొన్ని రాశుల వారి వ్యక్తిగత జీవితంపై ప్రభావం చూపిస్తుంది. సింహరాశి వారికి లక్ష్మీనారాయణ యోగం వల్ల అద్భుత ఫలితాలు ఉంటాయి.

**మేష రాశి:** సింహరాశిలో శుక్రుడు, బుధుడు కలిసి సంచరించడవతో ఈ రాశి వారికి అన్ని రంగాల్లో విజయం పొందే అవకాశం ఉంది. ఈ సమయంలో జీవితంలో ప్రతి పనిలో అదృష్టం మీకు కలిసి వస్తుంది. నిలిచిపోయిన పనులు కూడా ప్రారంభం అవుతాయి. వివాహితులు తమ కుటుంబాలతో కలిసి విహార యాత్రలకు వెళ్లే అవకాశం ఉంది. జీవితంలో ఆనందం పెరుగుతుంది. వాహనాలు, ఆస్తుల కొనుగోలుకు సంబంధించిన ప్రణాళికలు పూర్తి చేసుకుంటారు. విద్య, వృత్తి వ్యాపారాల్లో అనుకోని ప్రగతి సాధిస్తారు. విదేశీ ప్రయాణాలు కలిసి వస్తాయి, కొత్తగా వ్యాపారం ప్రారంభించాలనుకునే వారికి మంచి సమయం. ఉద్యోగస్తులకు అనుకోకుండా ప్రమోషన్? వచ్చి వేతనం పెరుగుతుంది.

**వృషభ రాశి:** సింహరాశిలో శుక్ర గ్రహం సంచారం వలన వృషభ రాశివారు తమ కుటుంబం పట్ల మరింత ఎక్కువ అంకిత భావాన్ని పెంచుకుంటారు. ఇంటిపై పెట్టుబడి పెట్టే అవకాశం ఉంది. వృత్తిపరంగా మరో మెట్టుపైకి ఎక్కనున్నారు. ఆర్థికంగానూ వృద్ధి చెందనున్నారు. పెండింగ్ లో ఉన్న పనులు ముందుకు సాగుతాయి. అయితే గురు, శనులు బలంగా వీక్షించడం వల్ల వృత్తి, ఉద్యోగాలలో సహచరులతో ప్రేమలో పడే అవకాశం ఉంటుంది. సాధారణ పరిచయం నుంచి ప్రేమలోకి దిగిపోవడం జరుగుతుంది. సాధారణంగా ప్రేమ వ్యవహారాలకు పర్యాటక ప్రదేశాలను ఎంపిక చేసుకునే అవకాశం ఉంటుంది. ప్రేమ వ్యవహారాల్లో భారీగా ఖర్చయ్యే అవకాశం కూడా ఉంటుంది.

**మిథున రాశి:** శుక్రుడు సింహరాశిలో సంచరించడం వలన మిథున రాశివారికి లక్ష్మీనారాయణ యోగం కలిగి అదృష్టం కలిసి వస్తుంది. ప్రతి రంగంలో విజయం, సంతోషకరమైన కుటుంబం, వైవాహిక జీవితం వీరికి లభిస్తుంది. కార్యాలయంలో పరిస్థితులు కూడా అనుకూలంగా ఉంటాయి. మీ ఆఫీసుల్లో పదోన్నతులతో పాటు జీతం పెరుగుదలలో మార్పు కనిపిస్తుంది. భవిష్యత్తు కోసం అనేక ప్రణాళికలు కూడా వేసుకుంటారు. ఆరోగ్యం బాగా మెరుగుపడుతుంది. ఆత్మవిశ్వాసం పెరుగుతుంది. లక్ష్మీదేవి అనుగ్రహంతో కొత్త ఆదాయ మార్గాలు ఏర్పడతాయి. వ్యాపారస్తులు కొత్తగా పెట్టుబడులు పెట్టే అవకాశం ఉంది.

**కర్కాటక రాశి:** సింహరాశి ద్వితీయ స్థానంలో శుక్ర గ్రహ ప్రవేశం వల్ల కర్కాటక రాశి వానిరి ప్రేమ జీవితం నుంచి పెళ్లి జీవితంలోకి అడుగుపెట్టే అవకాశం ఉంటుంది. ప్రేమ భాగ స్వామికి భారీగా కానుకలు, వస్త్రాభరణాల కొనివ్వడం వంటివి జరుగుతాయి. ఈ శుక్రుడి మీద గురు, శనుల దృష్టి పడి నందు వల్ల ప్రేమ వ్యవహారాలు బట్టబయలయ్యే అవకాశం ఉంటుంది.. ఆర్థికంగా నిలదొక్కుకుంటారు. వ్యాపారాలు చేయడానికి అనుకూల సమయం. ఈ సమయంలో పెట్టుబడులు పెడితే.. అదృష్టం కలిసి వస్తుంది. అయితే ఆరోగ్య పరంగా కొన్ని ఇబ్బందులు వచ్చే అవకాశం ఉందని జ్యోతిష్య పండితులు సూచిస్తున్నారు. విద్య, ఉద్యోగ, వ్యాపారాల్లో మిశ్రమ ఫలితాలుంటాయి.

**సింహరాశి:** ఈ రాశిలోకే శుక్రుడు ప్రవేశిస్తున్నాడు . ఈ రాశివారికి అంతా మంచి కాలం నడుస్తుందని అర్థం. ప్రతి విషయంలోనూ అంతా అనుకూలంగానే జరుగుతుంది. రొమాంటిక్ లైఫ్ మరింత ఎక్కువగా ఎంజాయ్ చేయగలుగుతారు. సింహ రాశి వారికి శుక్ర సంచారము లక్ష్మీనారాయణ యోగంతో పాటు శుభప్రదంగా ఉంటుంది. కార్యాలయంలో విజయం సాధిస్తారు. మీరు ఏ ప్రణాళికలు వేసుకున్నా వాటిని అమలు చేయండి. మీరు విజయం సాధిస్తారు. ఉద్యోగంలో ప్రమోషన్‌కు అవకాశం ఉంది. ఆదాయం పెరిగే అవకాశాలున్నాయి.

**కన్యారాశి:** సింహరాశిలో.. బుధుడు, శుక్రుడు కలయిక వలన కన్యా రాశి వారికి డబ్బు ఎక్కువ చేస్తారు. లగ్జరీ వస్తువులను కొనుగోలు చేస్తారు. అంతర్జాతీయ ప్రయాణాలు చేసే అవకాశం కూడా రావచ్చు. మీరు పూర్వీకుల ఆస్తి నుండి కూడా ప్రయోజనం పొందవచ్చు. ఉద్యోగాలు చేసే వారికి మంచి అవకాశాలు లభిస్తాయి. ఈ సమయంలో అనుకూలమైన ఫలితాలు పొందుతారు. పెట్టుబడులు లాభాలను ఇస్తాయి. ఆదాయ పరిస్థితి గణనీయంగా మెరుగుపడుతుంది.

**తులారాశి:** సింహరాశిలో శుక్రుడు సంచారం వలన .. తులారాశికి చెందిన వ్యాపారస్తులు రాబోయే రోజుల్లో మంచి లాభాలను పొందే అవకాశం ఉంది. దీర్ఘ కాలంగా ఉన్న రుణాలను తిరిగి చెల్లించగలుగుతారు. వ్యాపారస్తులు పెండింగ్ పనులు పూర్తి చేస్తారు. సంతానం, ఆరోగ్యం గురించి ఆందోళన చెందే వారి సమస్యలకు పరిష్కారం లభిస్తుంది. వీ వైవాహిక జీవితంలో సమస్యలు తొలగిపోతాయి.వస్తు సంపదలో పెరుగుదల ఉంటుంది. ఈ రాశివారు ఆర్థికంగా నిలదొక్కుకోగలుగుతారు. వారి కోరికలన్నీ ఒక దాని తర్వాత మరొకటి తీరుతాయి. అన్ని పనులు ప్రశాంతంగా జరుగుతాయి. కొత్త ప్రేమలు పుట్టుకువస్తాయి.

**వృశ్చికరాశి:** సింహరాశిలో బుధుడు, శుక్రుడు కలిసి సంచారం వలన వృశ్చిక రాశి వారికి వ్యాపారం పరంగా అనుకూల సమయం. వ్యాపారం సజావుగా సాగుతుంది. లాభాలు గడిస్తారు. అయితే.. వ్యక్తిగత జీవితం అంత సజావుగా సాగే అవకాశాలు చాలా తక్కువగా ఉంటాయి. గ్రహాల రాశి మార్పు మార్పు కారణంగా, ఈ రాశికి చెందిన వ్యక్తులు మతపరమైన కార్యక్రమాలపై ఎక్కువ ఆసక్తిని ప్రదర్శిస్తారు. మీ ఆర్థిక పరిస్థితి గతంలో కంటే మెరుగ్గా ఉంటుంది. ఖర్చులపై నియంత్రణ అవసరం. ప్రేమ మరియు వ్యక్తిగత జీవితం శృంగారభరితంగా ఉండబోతుంది. కష్ట సమయాల్లో మీరు మీ కుటుంబ సభ్యుల మద్దతు పొందుతారు. ఉద్యోగులకు మిశ్రమ ఫలితాలుంటాయి.

**ధనస్సు రాశి:** సింహరాశిలో బుధుడు, శుక్రుడు మరియు రవి గ్రహాల సంచారం ధనుస్సు రాశి వారికి చాలా అనుకూలంగా ఉండబోతుంది. మీ ఆదాయాన్ని పెంచుకోవడానికి ఇదే సరైన సమయం. ఈ నెలలో మీరు చేసే ప్రతి పనిలో విజయం సాధిస్తారు. కెరీర్ కొత్త బాధ్యతలు స్వీకరిస్తారు. అదే సమయంలో, మీరు మీ భాగస్వామితో మంచి సమయాన్ని గడుపుతారు. ఆర్థిక పరిస్థితి మెరుగుపడుతుంది.


**మకరరాశి:** సింహరాశిలో... బుధ, శుక్రుల కలయిక వల్ల మీ కుటుంబ సంబంధాలు బాగా పెరుగుతాయి. చాలా కాలంగా నిరుద్యోగులుగా ఉన్న వారు తమకు నచ్చిన కంపెనీలో ఉద్యోగం పొందే అవకాశముంది. విదేశాల్లో ఉద్యోగం చేయాలనుకునే వారి కలలు కూడా నెరవేరుతాయి. పెద్ద కంపెనీ నుంచి ఆఫర్ వస్తుంది. వ్యాపారస్తులు పాత సమస్యల నుంచి సమర్థవంతమైన మార్గాన్ని కనుగొంటారు. మీ భాగస్వామితో మీ సంబంధం చాలా బాగుంటుంది. విహార యాత్రలకు వెళ్లే అవకాశం కూడా ఉందని పండితులు చెబుతున్నారు.

**కుంభరాశి:** బుధుడు, శుక్రుడు.. సింహరాశిలో కలవడం వలన వివాహితులకు ఈ సమయంలో చాలా మంచి చేస్తుంది. జీవిత భాగస్వామితో మరింత ఎక్కువగా బంధం బలపడుతుంది. వ్యాపారాలు చేసేవారికి ఇది మరింత అనుకూల సమయం. ఎక్కువ ఆర్థికంగా ఎదుగుతారు. అవకాశాలు ఎక్కువగా లభిస్తాయి. స్నేహితులు పెరుగుతారు. వృత్తి, వ్యాపారాల్లో అనుకోని మార్పులు సంభవిస్తాయి. ఉద్యోగులకు వేతనం పెరిగే అవకాశం ఉంది. అయితే ఆరోగ్య విషయంలో కొన్ని జాగ్రత్తలు తీసుకోవాలని పండితులు సూచిస్తున్నారు.

**మీన రాశి:** గత కొన్నిరోజులుగా మీ ఆరోగ్యం బాగా లేకపోతే చింతించకండి. రాబోయే రోజుల్లో ఆరోగ్యం మెరుగుపడే అవకాశం ఉంది. వ్యాపారంలో సానుకూల మార్పులు కూడా వస్తాయి. దాని కారణంగా ఆదాయం కూడా పెరిగే అవకాశం ఉంది. మీరు పనికి సంబంధించి లాభదాయకమైన ప్రయాణాలు చేస్తారు. అవివాహితులకు వివాహ ప్రతిపాదన కూడా వచ్చే అవకాశం ఉంది. త్వరలోనే మీ జీతం కూడా పెరుగుతుంది.

# తెలంగాణ యువతి ఢిల్లీలో మృతి.. కోచింగ్ సెంటర్ ఓనర్, కో ఆర్డినేటర్లు అరెస్ట్



**హైదరాబాద్ పెన్ పవర్:**ఢిల్లీలో కురుస్తున్న భారీ వర్షాలకు రోడ్లు అన్ని జలమయం అయ్యాయి. ఇండ్లు, అపార్ట్మెంట్లోకి నీర్లు చేరాయి. ఆదివారం ఉదయం రావుస్ %×ూూ% స్టడీ సర్కిల్ గ్రౌండ్ ఫ్లోర్ ఉన్న ముగ్గురు విద్యార్థులు నీట మునిగి చనిపోయారు. వారిలో ఒకరు తెలంగాణ యువతి. ఓల్డ్ రాజిందర్ నగర్ ప్రాంతంలోని కోచింగ్ సెంటర్ బేస్‌మెంట్‌లో ఈ ఘటన చోటుచేసుకుంది. శనివారం రాత్రి 7గంటలకు గ్రౌండ్ ఫ్లోర్ లో సివిల్స్ అభ్యర్థులు చిక్కుకున్నారు.రెస్క్యూ టీంలు 13 మందిని కాపాడగలిగారు. బేస్మెంట్ లో ఇంకా 7అడుగుల లోతు వరద ఉందని స్థానికులు చెప్తున్నారు. కోచింగ్ సెంటర్ ఓనర్, కోఆర్డినేటర్‌ను పోలీసులు అరెస్ట్ చేశారు. మృతుల్లో ఒకరు తెలంగాణకు చెందిన తన్యా సోని, మరోఇద్దరు యువకులు మధ్యప్రదేశ్, కేరళకు చెందిన వారిగా గుర్తించారు. డ్రైనేజ్ క్లీన్ చేయకపోవడం వల్లనే ఈ దుర్ఘటన జరిగిందని తోటి విద్యార్థులు ఆందోళనకు దిగారు. ఢిల్లీ మేయర్ షెల్లీ ఒబెరాయ్ బేస్మెంట్లలో నిర్వహిస్తున్న అన్ని కోచింగ్ సెంటర్లపై చర్య తీసుకోవాలని ఆదేశించారు. పలువురు రాజకీయ నాయకులు ఈ విషాదంపై స్పందించారు. సివిల్స్ అభ్యర్థులు పెద్దఎత్తున రోడ్లపై నిరసనలు ప్రదర్శిస్తున్నారు.

# పారిస్ ఒలింపిక్స్‌లో కాంస్య పతకం.. ఎవరీ మను భాకర్..?

**హైదరాబాద్ పెన్ పవర్:**పారిస్ ఒలింపిక్స్‌లో భారత మహిళా షూటర్ మను భాకర్ చరిత్ర సృష్టించింది. మహిళల 10మీ. ఎయిర్ పిస్టల్ ఈవెంట్‌లో కాంస్య పతకం సాధించి దేశానికి తొలి పథకాన్ని అందించింది. ఫైనల్లో మను 221.7 పాయింట్లతో మూడవ స్థానంలో నిలిచింది. తద్వారా ఒలింపిక్స్‌లో షూటింగ్ కేటగిరిలో పతకం సాధించిన తొలి భారతీయ మహిళగా నిలిచింది. దాంతో, ఆమెపై సర్వత్రా ప్రశంసలు వెల్లువెత్తుతున్నాయి. దేశమంతటా ఆమె గురించి చర్చిస్తున్నారు. ఈ క్రమంలో ఆమె గురించి మరికొన్ని విషయాలు తెలుసుకుందాం..



**హర్యానా వనిత**

మను భాకర్ స్వస్థలం.. హర్యానా. ఫిబ్రవరి 18, 2002న ఓ గజ్జర్ కుటుంబంలో మను జన్మించింది. బాక్సర్లు, రెజ్లర్లకు పేరుగాంచిన ఝజ్జర్ కుటుంబంలో జన్మించిన మను పాఠశాల రోజుల్లో టెన్నిస్, స్కేటింగ్, బాక్సింగ్ వంటి పలు క్రీడల్లో ఆసక్తి కనపరిచేది. చివరకు షూటింగ్‌లో తన అభిరుచిని కనుగొని అటు వైపు దృష్టి మరల్చింది. తనకు 14 ఏళ్ల వయస్సున్నప్పుడు ఒక స్పోర్ట్స్ షూటింగ్ పిస్టల్ కొనివ్వాల్సిందిగా ఆమె తండ్రిని కోరింది. ఆమె కోరికను ఎప్పుడూ కాదనని తండ్రి రామ్ కిషన్ భాకర్ ఆమెకు స్పోర్ట్స్ షూటింగ్ పిస్టల్‌ని కొనిచ్చారు. అక్కడినుంచి ఒక్కో మెట్టు ఎదుగుతూ ఆమె విశ్వక్రీడల వరకూ వెళ్ళింది.

మను భాకర్ అంతర్జాతీయ అరంగేట్రం 2017లో జరిగింది. 2017 జాతీయ షూటింగ్ ఛాంపియన్‌షిప్‌లో ఒలింపియన్, మాజీ ప్రపంచ నంబర్ 1 హీనా సిద్ధూను ఓడించి మను భాకర్ అందరి దృష్టిని ఆకర్షించింది. అనంతరం 2018లో బ్యూనస్ ఎయిర్స్ వేదికగా జరిగిన యూత్ ఒలింపిక్ గేమ్స్‌లో మను 10 మీటర్ల ఎయిర్ పిస్టల్ ఈవెంట్‌లో బంగారు పతకాన్ని గెలిచి యూత్ ఒలింపిక్స్‌లో ఈ ఘనత సాధించిన మొదటి భారతీయ షూటర్‌గా ఆమె నిలిచింది. అప్పుడు ఆమె వయసు.. 16 ఏళ్లు. తరువాత ఆస్ట్రేలియాలోని గోల్డ్ కోస్ట్‌లో జరిగిన 2018 కామన్వెల్త్ గేమ్స్‌లోనూ మను మెప్పించింది. అక్కడ బంగారు పతకాన్ని సాధించి ప్రపంచ వేదికపై అగ్ర షూటర్‌గా తన స్థానాన్ని పదిలం చేసుకుంది. అనంతరం జకార్తా వేదికగా జరిగిన 2018 ఆసియా క్రీడల్లో తోటి భారత షూటర్ అభిషేక్ వర్మతో కలిసి మిక్స్‌డ్ టీమ్ 10 మీటర్ల ఎయిర్ పిస్టల్ ఈవెంట్‌లో బంగారు పతకాన్ని సాధించింది.

**గన్‌లో సాంకేతిక లోపం**

ఎన్నో కలలతో షూటింగ్ కెరీర్‌ను ఎంచుకున్న మనుకు టోక్యో ఒలింపిక్స్ తీవ్ర శోకాన్ని మిగిల్చింది. ఎన్నోఅంచనాలతో టోక్యోకు వెళ్లిన ఆమె, కీలక సమయంలో గన్‌లో సాంకేతిక లోపం తలెత్తడంతో తీవ్ర నిరాశతో పతకం లేకుండా తిరిగొచ్చారు. మహిళల 10మీ. ఎయిర్ పిస్టల్ క్వాలిఫయింగ్ ఈవెంట్‌లో ఆమె గన్‌లో సాంకేతికత లోపం తలెత్తింది. దీంతో ఆమెపై ఒత్తిడి పెరిగి విలువైన సమయాన్ని కోల్పోయింది. ఫలితంగా ఫైనల్‌కు దూరమయ్యింది. కానీ, ఇప్పుడు మను పారిస్ ఒలింపిక్స్‌లో గురి తప్పకుండా తూటా పేల్చి.. పతకాన్ని సాధించింది.

పారిస్ ఒలింపిక్స్‌లో ఆమె విజయం భారతదేశంలోని ఔత్సాహిక షూటర్‌లకు రోల్ మోడల్‌గా నిలిపింది. ఆమెను ప్రశంసించని వారంటూ ఎవరూ లేరు. ఆమె స్వస్థలంలో పండుగ వాతావరణం కనిపిస్తోంది. భవిష్యత్తులో ఆమె మరింత ఉన్నత స్థాయికి చేరుకోవాలని అందరూ ఆమెను దీవిస్తున్నారు.

# ఆషాడ అమావాస్య...చుక్కల అమావాస్య.. పెళ్లికాని పిల్లలు గౌరీ పూజ చేస్తే...



**హైదరాబాద్ పెన్ పవర్:**తెలుగు నెలల్లో నాలగవ నెల ఆషాఢమాసం. ఈ నెల దాన ధర్మాలకు ప్రసిద్ధి.. ఈ ఆషాఢ మాసంలోని చివరి రోజైన చుక్కల అమావాస్య గురించి నేటి జనరేషన్ కు పెద్దగా తెలియదు. అయితే ఈరోజున పితృదేవతలను తల్చుకున్నా , గౌరీవ్రతం చేసినా , దీపపూజ నిర్వహించినా గొప్ప ఫలితం దక్కుతుందని పెద్దలు నమ్మకం. నిజానికి హిందూ పంచాంగంలో జనవరిలో వచ్చే మకర సంక్రాంతికి ఎంత ప్రాముఖ్యత ఉందో , ఆషాఢ మాసంలో వచ్చే అమావాస్యకు ( ఆగస్టు 4) కూడా అంతే ప్రాధాన్యత ఉంది. మకర సంక్రాంతి సమయంలో ఉత్తరాయణం మొదలైతే , ఆషాడ మాసంలో దక్షిణాయనం మొదలవుతుంది. దక్షిణాయన కాలంలో పితృదేవతలు మనకు సమీపంలోనే ఉంటారని చెబుతారు. అందుకనే దక్షిణాయంలో వచ్చే తొలి అమావాస్య రోజున వారికి ఆహ్వానం పలుకుతూ తర్పణాలను విడిస్తే మంచిదని సూచిస్తారు. అదే చుక్కల అమావాస్య.

ఇక ఆషాఢమాసంలో చేసే జపతపాలకు, దానధర్మాలకు విశేషమైన ఫలితం లభిస్తుందని పురాణాల కథనం. కనుక ఈ రోజున పెద్దలని తల్చుకుంటూ పితృకర్మలు నిర్వహించినా.. వారి పేరున దానధర్మాలు చేసినా పెద్దల ఆత్మశాంతిస్తుందన్నమాట !

ఆషాఢ అమావాస్య ( ఆగస్టు 4) రోజున గౌరీ పూజ చేయడం కూడా మంచిదట. ఆషాఢ అమావాస్య మర్నాటి నుంచి శ్రావణ మాసం మొదలవుతుంది. శ్రావణ మాసం అంటే పెళ్లి ముహూర్తాలు మొదలయ్యే కాలం.. కనుక ఈ శ్రావణంలో అయినా మంచి పెళ్లి సంబంధం కుదరాలని కోరుకుంటూ.. మాసానికి ముందు రోజున కన్నెపిల్లలు పసుపు ముద్దని గౌరీదేవిగా భావించి పూజిస్తారు. బియ్యపు పిండితో చేసిన కుడుములను అమ్మవారికి నైవేద్యంగా సమర్పిస్తారు. ఆ రోజు అనగా ఆషాడమాసం అమావాస్య రోజున ( ఆగస్టు 4) గౌరీపూజ చేసి.. అనంతరం రక్షను ధరిస్తే.. పెళ్ళికాని అమ్మాయిలకు వెంటనే వివాహం జరుగుతుందని నమ్మకం.

ఆషాడమాసం అమావాస్య రోజున అవివాహితలే కాదు కొత్త కోడళ్లు కూడా చుక్కల అమావాస్య పేరుతో ఒక నోముని నోచుకుంటారట. ఇందుకోసం గౌరీపూజని చేసి.. సాయంత్రం వరకు నిష్టగా ఉపవాసాన్ని ఆచరిస్తారు. అమ్మవారి ముందు వంద చుక్కలు పెట్టి వాటి మీద వంద దారపు పోగులను ఉంచుతారు. ఆ దారపు పోగులను ఒక దండగా అల్లుకుని మర్నాటి వరకూ ధరిస్తారు. స్తోమత ఉన్నవారు నోము సందర్భంగా బంగారపు చుక్కలను కూడా దానం చేసేవారట. దక్షిణాయనం ఖగోళానికి సంబంధించిన పండుగ కాబట్టి , ఆకాశంలో చుక్కలను సూచిస్తూ ఈ నోము మొదలై ఉండవచ్చని ఖగోళ శాస్త్రవేత్తలు చెబుతున్నారు ఆషాఢ అమావాస్యనాడు కొన్ని ప్రాంతాలలో దీపపూజ చేయడం కూడా కనిపిస్తుంది. అషాఢమాసంతో సూర్యుడు దక్షిణాయనానికి మరలుతాడు. రాత్రివేళలు పెరుగుతాయి , చలి మొదలవుతుంది. చలి, చీకటి అనేవి అజ్ఞానానికి, బద్ధకానికీ, అనారోగ్యానికీ చిహ్నాలు. కనుక వాటిని పారద్రోలి వెలుగుని, వేడిని ఇచ్చేవి దీపాలు. అందుకు సూచనగా దీపపూజని చేస్తారు. ఇందుకోసం పీటలు లేదా చెక్కపలకలని శుభ్రంగా అలికి , వాటి మీద ముగ్గులు వేస్తారు. ఆ పలకల మీద ఇంట్లో ఉన్న దీపస్తంభాలు లేదా కుందులను ఉంచుతారు. ఆ దీపాలను పసుపు కుంకుమలతో అలంకరించి వెలిగిస్తారు. ప్రస్తత జనరేషన్ అంతగా పట్టించుకోని చుక్కల అమావాస్య ఇంతటి విశిష్టతని కలిగి ఉంది.

# బోనాల వేడుకల్లో.. మాజీ ఎమ్మెల్యే..

## నియోజకవర్గంలోని బోనాల ఉత్సవాల్లో పాల్గొన్న కాంగ్రెస్ రాష్ట్ర నాయకుడు కూనా శ్రీశైలంగౌడ్..







**కుత్బుల్లాపూర్, పెన్ పవర్, జూలై 28:** ఆషాఢ మాసం బోనాల ఉత్సవాల సందర్భంగా మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ రాష్ట్ర నాయకుడు కూన శ్రీశైలం గౌడ్ కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని పలు అమ్మవారి ఆలయాలను సందర్శించి, అమ్మ వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.. వివేకానంద నగర్, వల్లభాయ్ పటేల్ నగర్, మార్కండేయ నగర్, చిత్తారమ్మ ఆలయం, గాజులరామారం, గాంధీ నగర్, భగత్ సింగ్ నగర్, గణేష్ నగర్, షాపూర్ ప్రెస్ క్లబ్, రంగారెడ్డి నగర్ తదితర కాలనీల్లో నిర్వహించిన బోనాల మహోత్సవాల్లో ముఖ్య అతిథిగా పాల్గొని,

అమ్మ వారిని దర్శించుకున్నారు. కుత్బుల్లాపూర్ నియోజకవర్గ ప్రజలందరిపై అమ్మవారి చల్లని చూపు ఉండాలని మాజీ ఎమ్మెల్యే ఆకాంక్షించారు..

---

# సూరారంలో.. ఆషాడం బోనాలు..






- సూరారం కాలనీలో నల్ల పోచమ్మ దేవాలయం వద్ద
- భక్తిశ్రద్ధలతో మొక్కులు చెల్లించుకున్న భక్తులు..
- భక్తజన సందోహంగా మారిన అమ్మవారి ఆలయాలు..
- వారాల వినోద్‌కుమార్, మాజీ కార్పోరేటర్ సురేష్ రెడ్డి, మన్నె రాజు అమ్మవారికి ప్రత్యేక పూజలు..
- నల్లపోచమ్మ తల్లిని దర్శించుకుని పూజలు నిర్వహించిన గోగులపాటి కృష్ణమోహన్..

**కుత్బుల్లాపూర్, పెన్ పవర్, జూలై 28:** ఆషాఢం చివరి ఆదివారం అంగరంగ వైభవంగా బోనాల వేడుకలు ఘనంగా నిర్వహించారు.. భక్తులు అమ్మవారకి బోనాలు సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు.. ఈ సందర్భంగా పలువురు రాజకీయ పార్టీలకు చెందిన నాయకులు సుభాష్ నగర్ 130 డివిజన్ మాజీ కార్పొరేటర్ సురేష్ రెడ్డి, వారాల వినోద్‌కుమార్, మన్నే రాజు, ఎం.ఎస్ వాసు, దొంతిరి నరసింహ రెడ్డి, చెరుకు పల్లి భరత సింహ రెడ్డి, సోమన్నగారి శ్రీధర్ రెడ్డి, తానం శ్రీధర్ రెడ్డిలు వేడుకల్లో పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.. వేకువ జామునుండే ఆలయ కమిటి సభ్యులు వేణు ముదిరాజ్, ఏశ్వంత్ రెడ్డి, అనిల్ కుమార్, కృష్ణ, రాము, చందు సత్యనారాయణ భక్తులు అమ్మవారికి పూజలు చేసి శాఖ పోసి పూజ కార్యక్రమాలు నిర్వహించారు.. భక్తులు సాంప్రదాయ దుస్తులు ధరించి భక్తిశ్రద్ధలతో సున్నం పసుపు కుంకుమలతో కొత్త కుండను అలంకరించి అందులో నైవేద్యం పెట్టి అమ్మవారికి బోనాలు సమర్పించారు.. గాయత్రి బ్రాహ్మణ సేవా సంఘం అధ్యక్షుడు గోగులపాటి కృష్ణమోహన్, గడ్డం రాంబాబు,



సింహాచలం శ్రీధరాచార్యులు, సుబ్రహ్మణ్యస్వామి, హరి రాఘవేంద్ర, గోపి నల్ల పోచమ్మ తల్లి అమ్మ వారికి మొక్కులు తీర్చుకున్నారు..